76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 4 సంచిక 3, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 8 - ఆదివారం 14 అక్టోబర్, 2018

వివరాలు2లో...



అన్నార్తుల ఆకలి కేకలు

వివరాలు3లో...



ఐఎంఎఫ్ ప్రధాన ఆర్థికవేత్తగా గీతా గోపీనాథ్

వివరాలు4లో...



రమ్యకపర్దిని శైలసుతే...


వివరాలు4లో...



తెలంగాణలో డిసెంబర్ 7న పోలింగ్!

దసరా వచ్చిందంటే సూర్యోదయమైనా చల్లనిగాలి రివ్వున వీచి, మంచుతెరలు నేలను నింగిని ఒకటి చేసి, చేమంతులతో ముద్దులాడే మంచు బిందువులుండే కాలంలో అబ్బా.. ఈ చలిలో ఏం లేస్తాంలే.. ఇంకొంచెం పడుకుందాం అంటూ దుప్పటి ముసుగు వేసుకునే ఈ రోజుల్లో... భానుడు ప్రతాపం చూపుతుండటం రాష్ట్ర ప్రజలను కలవరపెడుతోంది

# శీతాకాలం సూర్యుని భగ..భగలు..





**రాజధాని ప్రతినిధి, అమరావతి :** గ్రీష్మతాపానికి పశు పక్ష్యాదులతోపాటు రాష్ట్ర పౌరులు కూడా నానా అవస్తలు పడుతున్నారు. ఉదయం నుంచే ఎండవేడి, ఉక్కబోతతో పిల్లలు, వృద్ధులు నానా అవస్తలు పడుతున్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులు ఎండ తీవ్రతకు అద్దం పడుతున్నాయి. **నగరీకరణ మోజులో పచ్చని ప్రకృతిని ధ్వంసం చేసి, వృక్షాలను నేలమట్టం చేసిన ఫలితంగా శీతాకాలంలో కూడా సూర్యుడు రెచ్చిపోతున్నాడు.** దీనికి తోడు నైరుతీ రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ఉక్కపోత, ఎండవేడిమి, వేసవిని తలపిస్తున్నాయి. దీంతో ఎండాకాలంలో మాదిరిగా ఇప్పుడు కూడా శీతల పానీయాలకు, ఐసుక్రీములకు డిమాండు పెరిగింది.

నైరుతి రుతుప వనాలు నిష్క్రమణ ప్రక్రియ ప్రతి ఏటా సెప్టెంబరు మొదటికే మొద లవ్వాల్సి ఉండగా, ఈ సారి అక్టోబరు 15 వరకు ఈశాన్య రుతుపవనాలు దక్షిణాది రాష్ట్రాలకు మొహం చూపకపో వడంతో ఈ పరిస్థితి తలెత్తిందని, విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాల రాకడ నాలుగు వారాలు ఆలస్యం కావడంతో తమిళనాడులో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని, మన రాష్ట్రంలో మాత్రం సాధారణ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది.

# డిప్యూటీ కలెక్టర్‌ని కలిసిన రాయపూడి వాసులు

**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** రాయపూడి ఎస్సీలంతా డిప్యూటీ కలెక్టర్ ఉమారాణిను కలసి హైటెన్షన్ విద్యుత్ లైన్ల విషయమై శనివారం చర్చించారు. రాయపూడిలో సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణం నేపథ్యంలో 62 నివాస గృహాలను తొలగించి, మిగిలిన ఎస్సీ కాలనీలోని ఇళ్ళ మధ్య నుంచి హైటెన్షన్ విద్యుత్ లైన్లు నిర్మిస్తున్నారు. దీనిపై శుక్రవారం అధికారులకు, స్థానికులకు వాగ్వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే.రాయపూడి డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి,సీఆర్డీఏ ల్యాండ్స్ డైరెక్టర్ చెన్నకేశవులు విద్యుత్ లైన్ల పనులు అడ్డుకోవడం సరికాదని, లైన్ ఏర్పాటుకు మూడు నెలల సమయం పడుతుందని, ఈలోగా సమస్య పరిష్కారం చేస్తామన్నా స్థానికులు ససేమిరా అన్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన వారికి ఇచ్చిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పి ఇంతవరకు పట్టించుకోని సీఆర్డీఏ అధికారులపై ఎలా నమ్మకం ఉంటుందని కాలనీవాసులు మండిపడ్డారు. రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయే వారితో స్థానిక ఎమ్మెల్యే చర్చించారని, ఇప్పుడు అదేమీ లేకుండా ఎలా నిర్మిస్తారని నిలదీశారు. మాజీ వార్డు మెంబరు చిలకా బసవయ్య ఆధ్వర్యంలో రాయపూడి ఎస్సీలంతా డిప్యూటీ కలెక్టర్ ఉమారాణిని కలిసి తమ సమస్యను విన్నవించారు.

# దసరా ప్రయాణీకులకు రైల్వే శుభవార్త

**రాజధాని ప్రతినిధి,విజయవాడ :** దసరా పండుగ ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే శుభవార్త తెలిపింది. యశ్వంత్‌పురా- విశాఖపట్నం, విశాఖ- యశ్వంత్‌పూర్, హైదరాబాద్-కాకినాడ టౌన్ కాకినాడ టౌన్ - హైదరాబాద్‌కు దక్షిణమధ్యరైల్వే ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే డివిజన్ ఇన్‌చార్జి పీఆర్వో జేవీ ఆర్కే రాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు.

**యశ్వంత్‌పూర్ - విశాఖపట్నం 06579** నెంబర్ గల యశ్వంత్‌పూర్ - విశాఖపట్నం ప్రత్యేక రైలు అక్టోబరు 12, 19, 26, నవంబరు 2, 9 తేదీల్లో యశ్వంత్‌పూర్‌లో సాయంత్రం 6.35కు బయలుదేరి, మరుసటి రోజు మధ్యాహ్నం 2.35కు విశాఖకు చేరుకుంటుంది.

**విశాఖపట్నం - యశ్వంత్‌పూర్ 06580** నెంబర్ గల విశాఖపట్నం - యశ్వంత్‌పూర్ రైలు అక్టోబరు 14, 21, 28, నవంబరు 4, 11 తేదీల్లో మధ్యాహ్నం 1.45కు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 9.05 గంటలకు యశ్వంత్‌పూర్‌కు చేరుకుంటుంది.


**హైదరాబాద్ - కాకినాడ టౌన్ సువిధ ఎక్స్‌ప్రెస్ 82709** నెంబర్ గల హైదరాబాద్ - కాకినాడ టౌన్ సువిధ ఎక్స్‌ప్రెస్ అక్టోబరు 18, 20 తేదీల్లో సాయంత్రం 6.50కు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 7.20కు కాకినాడ టౌన్‌కు చేరుకుంటుంది.

**కాకినాడ టౌన్ - హైదరాబాద్ 82710** నెంబర్ గల కాకినాడ టౌన్ - హైదరాబాద్ రైలు అక్టోబరు 19, 21 తేదీల్లో రాత్రి 8.30కు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 8.50కు హైదరాబాద్‌కు చేరుకుంటుంది. సికింద్రాబాద్, నల్గొండ, మిర్యాల గూడ, పిడుగురాళ్ల, గుంటూ రు, విజయవాడ, గుడివాడ, కైక లూరు, ఆకివీడు, భీమ వరం, తణుకు, నిడద వోలు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్ల మధ్య రాకపోకలు సాగిస్తుంది.

## జగన్ గెలుపు ఖాయం !?

**న్యూఢిల్లీ :** అప్రతిహతంగా 3000 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసి విపరీతంగా జనాదరణ పొందిన జగన్‌కు భారీ విజయం దక్కనున్నట్లు రిపబ్లిక్ టీవీ - సీ వోటర్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో వెల్లడయ్యింది. ఏపీలో ఎన్నికలు జరిగితే 41.9 శాతం ఓట్లు జగన్‌కు దక్కుతాయని ఆ సర్వే చెప్పింది. 31.4 శాతం ఓట్లు టీడీపీ దక్కించుకుంటుందని,**25 ఎంపీ సీట్లలో 21 ఎంపీ సీట్లు, 175 అసెంబ్లీ స్థానాలకు 140 సీట్లు వైసీపీ దక్కించుకోనుందని తేల్చింది.** పవన్ కళ్యాణ్ పార్టీ జనసేనకు కేవలం ఆరు శాతం ఓట్లు మాత్రమే వస్తాయని తేలింది. ఈ సర్వేతో వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపయ్యింది.

## నేటి లోకం





- ఏపీఎస్ ఆర్టీసీ 50 శాతం అధిక రేట్లు
- 100 నుంచి 150 శాతానికి పెరిగిన ప్రైవేటు బస్సుల చార్జీలు
- హైదరాబాద్, బెంగళూరుకు విపరీతమైన డిమాండు
- ట్రావెల్ బస్సులన్నీ అధికారపార్టీ నాయకులవే చోద్యం చూస్తున్న ఏపీఎస్ఆర్టీసీ, పోలీసులు





# దసరా బాదుడు

**రాజధాని వార్తలు,అమరావతి :** కంచె చేను మేస్తే, కాపాలాదారుడే దొంగగా మారితే ఎలా ఉంటుందో అచ్చం రాష్ట్ర ప్రభుత్వ ఆర్టీసీ కూడా అలాగే మారింది. ప్రైవేటు బస్సు యాజమాన్యాలు రేట్లు పెంచి, ప్రయాణీకులను దోచుకుంటుంటే నిలువరించాల్సిన ప్రభుత్వం పండుగ పేరుతో మరో 50 శాతం ఎక్కువగా చార్జీలు వసూలు చేస్తోంది. ఈనెల 10 నుంచి దసరా మహోత్సవాలు ప్రారంభమై 18వ తేదీతో ముగియనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈనెల 9 నుంచి పాఠశాలలు, కళాశాలలకు సెలవులను ప్రకటించడంతో ఊళ్లకు వెళ్లేవారు బస్సులు, రైళ్లలో టికెట్లను ఇప్పటికే రిజర్వేషన్ చేయించుకున్నారు. దసరా రద్దీని దృష్టిలో పెట్టుకుని ఏపీఎస్ఆర్టీసీ 1,265 ప్రత్యేక బస్సులను హైదరాబాద్, బెంగళూరు, చెన్నై సహా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు నడిపేందుకు చర్యలు చేపట్టింది. వీటిని ఈనెల 12 నుంచి 20 వరకూ నడపనుంది. రోజువారీ నడిచే బస్సులకు అదనంగా విజయవాడకు 285, గుంటూరుకు 207, ఒంగోలుకు 173, కర్నూలుకు 168 ప్రత్యేక బస్సులను నడిపేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. తెలంగాణ ఆర్టీసీ కూడా హైదరాబాద్ నుంచి ఏపీ సహా పలు దూర ప్రాంతాలకు 4వేలకు పైగా ప్రత్యేక బస్సులను నడిపేందుకు చర్యలు చేపట్టింది. ఆర్టీసీ బస్సులకు సాధారణ టికెట్ కంటే అదనంగా 50 శాతం వసూలు చేయనున్నారు.

తెలుగు రాష్ట్రాల రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు సరిపడినన్ని బస్సు సర్వీసులు ఏర్పాటు చేయకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో ప్రయాణీకులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఆధారపడాల్సిన పరిస్థితి. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరులో ఉద్యోగాలు, చదువుల రీత్యా ఉన్నవారు పెద్ద సంఖ్యలో ప్రయాణమవుతుండడంతో విపరీతమైన డిమాండు ఏర్పడింది. ఏసీ, నాన్ ఏసీ అనే తేడా లేకుండా చార్జీలపై వంద నుంచి 150 శాతం వరకూ అదనంగా వసూలు చేస్తున్నారు. సాధారణంగా విజయవాడ నుంచి బెంగళూరుకు ఏసీ టికెట్ రూ. 1300లు ఉండగా దసరా రద్దీ పేరుతో రూ. 3వేలకు పైగా విక్రయిస్తున్నారు. నాన్ ఏసీ టికెట్ ధర సాధారణ రోజుల్లో రూ. 800-850లు ఉంటే పండుగ సందర్భంగా రూ. 1500 నుంచి 2100 వరకూ అమ్ముతున్నారు. అలాగే హైదరాబాద్‌కు సాధారణ రోజుల్లో రూ. 600-650లుగా ఉండే ఏసీ టికెట్‌ను రద్దీ డిమాండును బట్టి రూ. 1000 నుంచి గరిష్టంగా 1600 వరకూ వసూలు చేస్తున్నారు. ఇక నాన్ ఏసీలో సాధారణ రోజుల్లో రూ. 350-400లుగా ఉంటే చార్జీలు పండుగ పేరుతో రూ. 800-1000 వరకూ పిండుకుంటున్నారని ప్రయాణీకులు వాపోతున్నారు. విజయ దశమి 18న రావడంతో 16, 17, 19, 20, 21వ తేదీల్లో రాను, పోను టికెట్లను విపరీతమైన డిమాండు ఏర్పడింది. ప్రభుత్వం ప్రైవేటు ఆపరేటర్లపై చర్యలు తీసుకోకపోవడానికి అధికార పార్టీకి చెందిన వారి బస్సులు ఎక్కువగా ఉండడమే కారణంగా ప్రయాణీకులు వాపోతున్నారు. దీంతో ఆర్టీఏ, ఆర్టీసీ, పోలీసుశాఖలు పట్టించుకోవడంలేదనే విమర్శలు వస్తున్నాయి. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా సరిపడినన్ని బస్సులను నడపకుండా ట్రావెల్స్‌కు మేలు చేకూరుస్తున్నాయని ప్రయాణీకులు విమర్శిస్తున్నారు.

దసరా శుభాకాంక్షలు



డా॥ డి. విశ్వనాథ్
చింతలూరు ఆయుర్వేద నిపుణుడు
(వైజాగ్)

జొన్నలగడ్డ మనోజ్ కుమార్
సాయి గణేష్ ట్రేడర్స్
(వెలగపూడి)

డా॥ ఎం.ఎ. రహమాన్
అష్రఫ్ హాస్పటల్
(విజయవాడ)

డా॥ శ్రీమన్నారాయణ
ఆంధ్రా హాస్పిటల్
(విజయవాడ)

డా॥ మెహేబూబ్
న్యూఫేస్ క్లినిక్
(విజయవాడ)

రాజేష్
సదరన్ గ్రాండ్ హోటల్
(విజయవాడ)

డా॥ రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
(మందడం)

గాదె నాగేశ్వరరావు
(జనసేన పార్టీ), సాయి లాస్య
రియల్ ఎస్టేట్స్ అండ్ ఫైనాన్స్
కన్సెల్టెన్సీ (వెంకటపాలెం)

తేజ
రిపోర్టర్
(బాపట్ల)

ఏ. సుబ్బరాజు, అధ్యక్షుడు
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ
సహకార గృహ నిర్మాణ సంఘం
(విజయవాడ)

రాజధాని ప్రాంతం (మల్కాపురం), సచివాలయం దగ్గరలో ఉన్న
ఏకైక వెజిటేరియన్ హోటల్ స్వాగత్ మెస్
90329 58580,
91601 98999

## రాజధాని వార్తలు కలం


### రైతే పూజ్యనీయుడు

కేంద్రం, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ రైతులపై వారి వ్యవహార ధోరణి ఈ నాలుగేళ్లలో ఏమాత్రం మారలేదు. రైతులకు రెట్టింపు ఆదాయం, స్వామినాథన్ కమిషన్ అమలు, మద్దతు ధర అని విపరీతమైన ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు వారిపట్ల కఠిన వైఖరి ప్రదర్శిస్తోంది. నాలుగున్నరేళ్లలో దేశవ్యాప్తంగా సుమారు 50 వేల మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. 140 ఏళ్లలో చవిచూడని కరవు పరిస్థితులు తలెత్తడంతో గతేడాది ఆగస్టులో తమిళనాడు రైతులు పంటరుణాలు మాఫీచేయాలని, రూ. 40 వేల కోట్లతో కరవు ప్యాకేజీ ప్రకటించాలని,ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మూడు నెలలపాటు ఆందోళన నిర్వహించారు. చివరికి వారి మూత్రాన్ని తాగి, వారు నిరసన తెలిపినప్పటికీ ప్రధాని మోడీ ప్రభుత్వం కించిత్ కూడా స్పందించకుండా తన చర్మం దళసరిని నిరూపించింది. ఎంతచేసినా ప్రయోజనం లేకపోవడంతో తమిళనాడు ముఖ్యమంత్రి పళనీస్వామి ఢిల్లీ వెళ్లి వారిని నిరసనను విరమింప చేయాల్సి వచ్చింది. ఆ సమయంలో ఢిల్లీ సిక్కు గురుద్వారా తమిళనాడు రైతులకు రెండు పూటలా భోజనం సమకూర్చి, మానవత్వాన్ని చాటుకుంది.

ఈ ఏడాది మార్చిలో మహారాష్ట్ర రైతులు 50 వేల మంది తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీయడానికి అకుంఠిత దీక్షతో 'మహా పాదయాత్ర' చేపట్టి ముంబై నగరానికి చేరుకున్నారు. రోజుకు పాతిక కిలోమీటర్లు చొప్పున సాగి 180 కిలోమీటర్ల దూరంలోని రాజధాని ముంబైకి చేరుకుంది. మండుటెండలో ఆకలిదప్పులు లెక్కచేయక పంటరుణాల మాఫీ, ఉచిత విద్యుత్, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని వారు ఫడ్నావిస్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ భారీ నడకతో వీరి కాళ్లు బొబ్బలెక్కి ,చితికి రక్తం కారి, పుండులుగా మారడం చాలా మందిని కలచి వేసింది. డాక్టర్లు స్వచ్ఛందంగా వారికి చికిత్స చేశారు. చాలా మంది ముంబై వాసులు వారికి తినుబండారాలు సమకూర్చారు. మరికొందరు చెప్పులు కొనిచ్చారు. దీన్ని బట్టి మనకు తెలిసేదేమంటే ప్రజలు రైతుల పట్ల సానుకూలంగా, గౌరవభావంతో ఉన్నా, ప్రభుత్వం మాత్రం వారి సమస్యలు పట్టించుకోవడం లేదని. ఎట్టకేలకు ఆ జనసంద్రాన్ని చూసి భయపడిన మహారాష్ట్ర బీజేపీ ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రైలు సదుపాయం కల్పించి వారిని వెనక్కి పంపింది. అయినా వారికి ఒరిగింది శూన్యం.

దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న 15 ప్రధాన సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబరు 23న ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో 'కిసాన్ క్రాంతి యాత్ర' ప్రారంభమైంది. పాద యాత్రతోపాటు ట్రాక్టర్లు, ఇతర రూపాలలో సాగుతున్న రైతుల యాత్ర ఢిల్లీ సరిహద్దున ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చేరింది. కిసాన్ యాత్ర వస్తుండటంతో ముందుగానే కేంద్ర ప్రభుత్వం పారా మిలటరీ బలగాలతోపాటు ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ పోలీసులను అప్రమత్తం చేసి, రైతులను ఢిల్లీ నగరంలోకి ప్రవేశించకుండా అడ్డుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. లాఠీ దెబ్బలనుసైతం లెక్క చేయకుండా ముందుకు సాగేందుకు యత్నించిన రైతులపై భాష్ప వాయువు, జల ఫిరంగులను ప్రయోగించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై కేంద్ర ప్రభుత్వం విచక్షణారహితంగా వ్యవహరించటంతో అనేక మంది గాయపడ్డారు. ఇదంతా అంతర్జాతీయ అహింసా దినోత్సవం అక్టోబరు 2నే జరగడం ప్రపంచాన్ని కలవరపెడుతోంది.

కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ఒక్కటే గుర్తుంచుకోవాలి. వీరెంతగా కార్పొరేట్లకు మద్దతుగా నిలిచి వేల కోట్లు సంపాదించినప్పటికీ (నిజానికి వీరంతా బ్యాంకులను దివాలా తీయిస్తూ,సామాన్యుల డబ్బుతో భోగాలు అనుభవిస్తున్నారు) ఆకలిని తీర్చేది మాత్రం పట్టెడన్నమే.. అది పండించే రైతే అందరికీ పూజ్యనీయుడు.. అది లేని రోజు దేశం అన్నమో రామచంద్ర అంటూ ఆకలితో అలమటిస్తుంది. ఈ రాజకీయ నాయకులు ఎంత త్వరగా దాన్ని అర్థం చేసుకుంటే అంతమంచిది.





## ముగిసిన అఖండ దివ్యనామ సంకీర్తన

**రాజధాని వార్తలు, ఘంటసాల (అవనిగడ్డ) :** మండల కేంద్రమైన ఘంటసాల గ్రామం శ్రీ సత్యసాయిబాబా మందిరంలో ప్రారంభించిన 93 గంటల అఖండ దివ్యనామ సంకీర్తన కార్యక్రమం ముగిసింది. ఈ నెల 20వ తేదీన శ్రీ సత్యసాయిబాబా 93వ జయంతి సందర్భంగా కృష్ణాజిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు ఆధ్వర్యంలో ఘంటసాలలో 93 గంటలు నిర్విరామ అఖండ దివ్యనామ సంకీర్తన కార్యక్రమం ప్రారంభించారు. సంకీర్తన కార్యక్రమం సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖ జ్యోతిష్యులు పిసుపాటి నరసింహారావు చేతుల మీదుగా అఖండ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. గురువారం నుంచి సోమవారం వరకు 93 గంటల పాటు నిర్విరామంగా జిల్లా వ్యాప్తంగా శ్రీసత్యసాయి సేవా సంస్థలతో పాటు వివిధ భజన సంఘాలు వారు పాల్గొని అఖండ దివ్యనామ సంకీర్తనలో పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో కొమరగిరి శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ మానవునిలో ఉన్న మాలిన్యాన్ని తొలగించడానికి బాబా వారి నామస్మరణం దోహదం చేస్తుందన్నారు. కార్యక్రమానికి సహకరించిన వారందరికి సేవా సమితి కన్వీనర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్, పెదపూడి జోన్ కన్వీనర్ మురళీకృష్ణ, శ్రీసత్యసాయి సేవా సంస్థలు ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య అవసరం

**వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ మహబూబ్**



**రాజధాని వార్తలు, విజయవాడ :** విద్యా సంస్థలు విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తయారవుతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ మహబూబ్ పేర్కొన్నారు. బందురురోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో **ఐ వాంట్ హాలిడే** షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు. తల్లిదండ్రుల ఆకాంక్ష కాదనలేక, కాలేజీలో ఒత్తిడిని తట్టుకోలేక విద్యార్థుల ఆత్మహత్యలు, కాలేజీ యాజమాన్యంలో వచ్చిన అనూహ్యమైన మార్పుపై తీసిన చిత్రం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మహబూబ్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యార్థులకు ర్యాంకుల పేరుతో వేధించకుండా బట్టికొట్టించే విద్యకు స్వస్తి చెప్పి మంచి విద్యను అందించాలన్నారు. విద్యతో పాటు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడే క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించి ప్రావీణ్యులగా తీర్చిదిద్దాలన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సందేశాత్మక చిత్రాన్ని తీసిన డైరెక్టర్ అండ్ రైటర్ ఫిరోజ్ అహ్మద్‌ను ఆయన అభినందించారు. చిత్రాన్ని సందర్శించిన వారిలో వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త వెలంపల్లి శ్రీనివాసరావు, చిత్ర నటీనటులు, నగరంలోని ప్రముఖులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## సీనియర్ మంత్రులతో చంద్రబాబు భేటీ

**రాజధాని ప్రతినిధి,అమరావతి :** అడ్వకేట్ జనరల్, సీనియర్ మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం సమావేశమయ్యారు. బాబ్లీ కేసులో ధర్మాబాద్ కోర్టుకు హాజరుకావాలా? వద్దా? అనే అంశంపై చర్చించారు. కోర్టుకు హాజరుకాకుండా రీకాల్ వైపే చంద్రబాబు నాయుడు ముగ్గుచూపినట్లు తెలిసింది. ఈ సమావేశానికి మంత్రులు కళా వెంకట్రావు, యనమల, అచ్చెన్నాయుడు, నారాయణ, నక్కా ఆనందబాబు, అమర్నాథ్‌రెడ్డి, ఎంపీ కనకమేడల ఈ సమావేశానికి హాజరయ్యారు.

# అన్నార్తుల ఆకలి కేకలు

**ఇండోనేషియా ముఖచిత్రం**





ఇండోనేసియాలో సంభవించిన భారీ భూకంపం, సునామీల కారణంగా మరణించిన వారి సంఖ్య 1,400 దాటింది. శిథిలాలను తొలగించే ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య మరింత పెరగొచ్చు.ఇప్పటికే 500 పైగా మృత దేహాలను సాముహిక ఖననం చేశారు. అవి చాలా వరకు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే జరిగాయి.భూకంప ప్రాంతాల్లో ఇండోనేసియా అధ్యక్షుడు రెండోసారి పర్యటించారు. సహాయ సామాగ్రి ఇక్కడకు చేరుకుంటోందని చెప్పిన ఆయన.. మరింత సామాగ్రి అవసరం ఉందని పేర్కొన్నారు.

మరోవైపు ఇండోనేసియాను ఆదుకునేందుకు భారతదేశం ముందుకొచ్చింది. ఇండియన్ నేవీ, ఎయిర్ ఫోర్స్ దళాలు పాలు నగరానికి భారీ ఎత్తున సహాయక సామాగ్రిని చేరవేశాయి.మొత్తం మూడు యుద్ధ నౌకలు, రెండు విమానాల్లో తాగునీరు, ఆహార పదార్థాలు, టెంట్లు, మందులను పంపించింది.వాటితో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వైద్య బృందాలను కూడా అక్కడికి తరలించారు.

**గ్రామాలు బురదమయం**

శిథిలాల కుప్పల కింద ఎంతో మంది సజీవ సమాధి అయ్యారు. నగరం మధ్యలో దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ పరిస్థితులు మరీ ఇంత దారుణంగా మారినపుడు ప్రభుత్వం మాత్రం ఏం చెయ్యగలదు? తీవ్రమైన భూకంపం కారణంగా ఎగసిపడ్డ బురద బలారోవా గ్రామాన్ని పూర్తిగా కప్పేసింది.ఇక ఇది పాటోబోహ్ గ్రామం బురద ధాటికి సర్వనాశనమైపోయింది. ఈ చుట్టుపక్కల ప్రాంతాలపై బురద కెరటాల్లా విరుచుకుపడటంతో ఇక్కడున్న ఇళ్లన్నీ సగానికిపైగా బురదలో కూరుకుపోయాయి. ప్రజలు కూడా ప్రాణాలు కోల్పోయారు.

చాలా మంది చావు అంచుల వరకూ వెళ్లివచ్చారు. భూకంపం తర్వాత బురద విరుచుకుపడిన 3-4 నిమిషాల తర్వాత కట్టుబట్టలతో వారంతా అక్కడి నుంచి పరుగెత్తామని చెబుతున్నారు.

**సూపర్‌మార్కెట్‌లోకి బాధితులు**

ఓ చిన్న సూపర్ మార్కెట్ లోపలికి చొరబడేందుకు బాధితులు ప్రయత్నించగా... పోలీసులు వాళ్లను అక్కడి నుంచి వెళ్లగొట్టే ప్రయత్నం చేశారు. అయితే, ఆ తరువాత కొద్ది సేపటికి పోలీసులకు జాలి కలగడంతో జనం ఒక్కసారిగా దుకాణంలోకి చొరబడ్డారు. భూకంప బాధితుల్లో చాలా మందికి ప్రభుత్వం కూడా ఎలాంటి సాయం అందించలేకపోతోంది. ఈ పరిస్థితుల్లో వాళ్లు తమకు తామే ప్రయత్నిస్తుంటే పోలీసు యంత్రాంగం వారిని ఆపలేకపోతోంది.పెట్రోల్ కోసం కనిపిస్తున్న భారీ క్యూ లైన్లు పరిస్థితులు చక్కబడుతున్నాయడానికి తొలి నిదర్శనం. ప్రతి సీసాకూ ప్రత్యేకంగా కేటాయించిన నెంబరుంది. వాటి యజమానులంతా నీడలో గంటల కొద్దీ వేచి ఉంటున్నారు.

ఉత్తరాన 50 కిలోమీటర్ల దూరంలో డొంగాల శిబిరంలో ఉన్న బాధిత కుటుంబాలకు రోజులు గడుస్తున్నప్పటికీ ఎలాంటి సాయం అందడం లేదు. దీంతో నిరాశతో ఉన్న వారంతా ఏది దొరికితే దాన్ని తీసుకెళ్తున్నారు. సర్వం కోల్పోయిన వారిలో ఇప్పటి వరకు సుమారు 60 వేల మందికి మాత్రమే ఆహారం, వసతి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. వేలాది మంది పరిస్థితి ఇంకా అగమ్యగోచరంగానే ఉంది. సాయంగా అందిన ఆహారం, నీళ్లు, బట్టలు అన్నింటినీ బోటులోకి చేర్చి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన ప్రాంతాలకు తీసుకెళ్లనున్నారు.సహాయ సామాగ్రితో ఎయిర్ బేస్ నుంచి వెళ్తున్న ప్రతి విమానం తిరుగు ప్రయాణంలో.. ప్రమాద స్థలంలో ఉన్న బాధితుల్ని తీసుకొస్తోంది. మిగిలిన కొద్ది పాటి వస్తువుల్ని కొందరు తెచ్చుకుంటూ ఉండగా.. మరి కొందరు మాత్రం అక్కడే ఉంటూ కనిపించకుండా పోయిన తమ వారి ఆచూకీ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రపంచం తమనూ, తమ దేశాన్నీ ఎలాగైనా ఆదుకోవాలని ఇండోనేసియా ప్రజలు కోరుకుంటున్నారు.

– ఖాన్

# "ఎవరి రాజధాని అమరావతి" పుస్తకంలోని ప్రధానాంశాలు



ఐవైఆర్. కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి

- మహానగరాలే రాజధానులుగా ఉండాల్సిన అవసరం లేదు. మహానగరాలు స్వల్పకాలంలో ఏర్పడవు. చెన్నై మహానగరము, ముంబయి మహానగరము ఏర్పడ డానికి శతాబ్ధాలు పట్టింది. స్వల్పకాలంలో మహానగరాన్ని ఏర్పరచాలన్న వ్యామోహం మొత్త రాష్ట్ర అభివృద్ధికే గుదిబండగా మారే అవకాశం ఉన్నది.
- మనరాష్ట్ర పరిస్థితులు దృష్ట్యా ఒక పరిపాలన నగరాన్ని రాజధానిగా ఏర్పాటు చేసుకోని తిరుపతి, విశాఖపట్టణము విజయవాడలను మహా నగరలుగా అభివృద్ధి చెందేంచే విధానం సరియైనది. ఈ విధానం అమెరిక సంయుక్త రాష్ట్రాలు, కెనడా, ఆస్ట్రేలియా లాంటి దేశాలలో ఉన్నది. అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజధాని వాషింటగ్ టన్ డీ.సి. ఆదేశంలో మహానగరం న్యూయార్క్. కాలిఫోర్నియా రాష్ట్ర రాజధాని సాక్రమెంటో. మహానగరం ఆ రాష్ట్రంలో పెద్ద నగరం లాస్ ఏంజల్స్ శాన్‌ఫ్రాన్సిస్‌కో. అలాగే ఆస్ట్రేలియా రాజధాని కనబెర. మహానగరాలు సిడ్నీ మెల్ బోన్.
- మనరాష్ట్రం వైవిధ్యం ఉన్న రాష్ట్రం. రాయలసీమ, ఉత్తరాంధ్ర, దక్షిణాంధ్ర మధ్య ఆంధ్రా ప్రాంతాలకు ప్రత్యేకత ఉంది. వారి ప్రయోజనాలు, ప్రతిపత్తి వేరు వేరుగా ఉంటాయి. అట్లాంటి పరిస్థి తులలో ఈ వైవిధ్యాన్ని గుర్తిస్తూ పరిపాలనని వికేంద్రీకరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ నాడు ప్రభుత్వం అనుసరిస్తున్న పరిపాలనా కేంద్రీకరణ విధానం రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాల కనుగుణంగా లేదు.
- స్వాతంత్ర సమరపోరటం సమయంలోనే ఈ విషయన్ని శ్రీ బాగ్ ఒప్పందం ద్వార 1937 లోనే గుర్తించి రాజధాని రాయలసీమలోను హై కోర్ట్ కోస్తా ప్రాంతంలోనూ ఏర్పాటు చెయ్యాలని నిర్ణయించారు. 80 సంవత్సరాల తరువాత శివరామకృష్ణన్ కమిటీ కూడా ఈ రాష్ట్రానికి పరిపాలనా వికేంద్రికరణ చాల అవసరమని పేర్కొన్నది. దీనికి భిన్నంగా అమరావతి నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రికృత పరిపాలనా రాజధానిగా చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నారాయణ కమిటీ ఎటువంటి రిపోర్టును ఇవ్వలేదు. ఎటువంటి పరిశీలన జరుపకుండా పూర్తిగా ప్రతికూలమైన ప్రదేశంలో ఏర్పాటు చేసిన ఒకే ఒక రాజధానికిగా అమరావతి నిలిచిపోతుంది.
- ఇది పూర్తిగా పల్లపు ప్రాంతం వరద ముప్పుకు గురి అయ్యే అవకాశముంది. నిర్మాణకార్య క్రమాలకు కూడ ఎక్కువ ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అటువంటి ప్రదేశాలలో రాజధాని నిర్మంచడం సరియైన నిర్ణయం కాదు.
- స్థాయికి మించిన రాజధాని నిర్మణాన్ని చేపట్టి బ్రజిల్ లాంటి దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకొని పోయినాయి. ఇక ఒక దేశానికీ ఉన్నంత పెద్ద వనరులులేని రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకొని పోవడం తథ్యం.
- అవసరాన్ని మించిన మహానగరాలుగా రాజధానులను నిర్మిస్తే అవి నిర్మానుష్య నగరాలుగా మిగిలి పోతాయి. మయన్మార్ (బర్మా) దేశరాజధాని నాయపితా ఇట్లా నిర్మానుష్య నగరంగా మిగిలి పోయింది. చైనా లోను ఇట్లాంటి నగరాలు చాల ఉన్నాయి.
- రాజధాని ప్రాంతంలో స్టార్టప్ ఏరియాలో సింగపూర్ కంపెనీలకు స్విస్ ఛాలెంజ్ విధానం ద్వారా ఆ కంపెనిలకు లబ్ధీ కలిగించే విధంగా ప్రభుత్వం ప్రాజక్టును పారదర్శికత లేకుండా కట్ట బెట్టింది.
- రాజధాని నిర్మాణాలకు సంబంధించి వివిధ సిద్ధాంతాలు ఉన్నాయి. కొన్ని నిర్మాణాత్మక సిద్ధాంతాలు కాగా మరికొన్ని ప్రతికూల (Negative) సిద్ధాంతాలు. అందరికీ ఆమోద యోగ్యమైన తటస్థ ప్రాంతంలో అందరితో చర్చించి రాజధాని ఏర్పరచటం నిర్మాణాత్మక సిద్ధాంతం. అమరావతి అందరి ఆమోదంతో తటస్థ ప్రాంతంలో ఏర్పరచిన రాజధాని కాదు. ఆఫ్రికా దేశాలలో తమజాతి, తెగకులబ్ధీ పొందే విధంగా రాజధానుల ఏర్పాటు జరుగుతుంది. అమరావతి స్థల ఎంపిక ఆ కోవకు చెందినదే. పైపెచ్చు స్థిరాస్థి వ్యాపారం కోసం భూములు కోని అక్కడ రాజధాని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.
- దార్శినీకుడైన పరిపాలనా దక్షుడిగా (Visionary Statesman) 1953 సం లో ప్రకాశం పంతులు రాజధాని రాయలసీమలో ఏర్పాటు చేశారు. ఆ రోజు రాజధాని రాయలసీమలో ఏర్పాటుకు అంగీకరించక పోయి నట్లయితే ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అయి ఉండేది కాదు. అదితెలిసిన ప్రకాశం పంతులుగారు నెహ్రూ గారి పాచికలు సాగకుండా రాజధాని విషయంలో ఒక నిర్ణయం తీసుకొని ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు దోహదం చేసి దార్శినిక పరిపాలకుడి (VisionaryStatesman)గా నిరూపించుకున్నాడు.
- చంద్ర బాబు నాయుడు ఈనాడు రాజధాని నిర్మాణంలో వ్యూహాత్మక తంత్రాన్ని (Strategic Manipulation) ప్రదర్శించారు. విజయవాడ పరిసర ప్రాంతాలలో రాజధాని నిర్మిస్తామని శాసన సభ ఆమోదం తీసుకొని తాము ముందే నిర్ణయించిన స్థలంలో రాజధాని ని ఏర్పాటుచేశారు. ఈ విధంగా అందరి ఆమోదం పొందని కొందరి ప్రయోజనాలకే పరిమితమైన ఇట్లాంటి రాజధాని లేని చరిత్రలో చాలా కాలం మనలేదు.
- భూసమీకరణ (Land Pooling) అమరావతి ప్రాంతంలో స్వచ్ఛందంగా జరుగలేదు. భూసేకరణ (Land Acquisition) అనే కత్తిని చూపి చాలవరకు భూమి సమీకరించారు. కొందరిని తమ కనుకూలంగా చేసుకొని, కొందరిని భ్రమ ద్వార, మోసంద్వార, బలవంతం ద్వార (Co-option, deception, manipulation and intimidation) భూసమీకరణ కిందికి తెచ్చారు. 30000 ఎకరాల భూసమీకరణ ఈ అమరావతికి పెద్ద సమస్యకానున్నది. రాజధాని ప్రాంతంలో స్వల్ప కాలంలో పెద్ద ఎత్తున ఆర్థిక కార్యక్రమాలు వచ్చే అవకాశంలేదు. ఈ నాడు ఊహాపూరిత భూమి ధరలు (Speculative Values) అక్కడ ఉన్నాయి. ఎప్పుడైతే ఆస్థాయిలో ఆర్థిక కార్యక్రమాలు రావో ధరలు విపరీతంగా పడిపోయే అవకాశాలున్నాయి. అప్పుడు రైతులు నుంచే ప్రభుత్వానికి పెద్ద సమస్య వస్తుంది.
- అమరావతి పైననే అన్ని వనరులు కేంద్రికరించడం వలన రాష్ట్రాలలోని మిగిలిన పట్టణాలు నగరాల అభివృద్ధి దెబ్బతినే అవకాశం ఉంది. రాష్ట్ర రాజధాని విజయవాడ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేస్తామంచి ప్రకటించినప్పుడు ముఖ్యమంత్రి మిగిలిన జిల్లాలకు పట్టణాలకు ప్రకటించిన వరాలు ఇప్పటికి అమలుకు నోచుకోలేదు.
- శివరామకృష్ణన్ 20 ఏప్రిల్ 2014 హిందు దినపత్రికలో తనవ్యాసంలో పేర్కొన్న అంశాలు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేటట్లున్నాయి. "నాయుడు గారి ముందున్న ప్రధాన అంశం రాష్ట్ర సమతౌల్య అభివృద్ధి, ఇప్పటికీ నాయుడు గారికి తన అడుగులు వెనుకకు తీసుకొనే అవకాశం ఉన్నది. ఒక చరిత్ర లో నిలిచిపోయే రాజధాని నిర్మాణం ప్రధాన అంశం కాదు. ఈ నాడు ప్రధాన అంశం రాష్ట్ర ప్రభుత్వం ఆత్మహత్య సాదృశ్యంగా రాష్ట్ర వనరులను శక్తిని రాజధాని ప్రాజెక్టు కోసం తాకట్టు పెట్టడం."

## రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**నవులూరు గ్రామ సభలో సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక ప్రతినిధుల వినతి**



**రాజధాని వార్తలు, మంగళగిరి :** మండలంలోని రాజధాని గ్రామాల్లో మౌలిక వసతి సదుపాయాలు కల్పించాలని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక ప్రతినిధులు అధికారులను కోరారు. మండలంలోని నవులూరు లో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలోని ఆయా కాలనీల ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, అయితే ప్రజలందరికీ త్రాగునీరు సక్రమంగా సరఫరా చేయలేని పంచాయతీ అధికారులు మళ్లీ కొత్తగా కుళాయి కనెక్షన్లు ఇవ్వడంలో అర్థం లేదన్నారు. గ్రామానికి మరో రక్షిత మంచినీటి పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసి గ్రామస్తుల అందరికీ త్రాగు నీటిని అందించాలని కోరారు. ఇక గ్రామంలోని ఆయా కాలనీల్లో సరి అయిన డ్రైనేజీ వసతులు లేక మురుగు నీటిలో చేరుతున్న దోమలతో స్థానిక ప్రజలు అల్లాడిపోతున్నారని, పంచాయతీ అధికారులు కచ్చా కాలువలు తీయించిన ఏ మాత్రం ఉపయోగం లేకుండా పోయిందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో ఎంతోమంది అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటికీ రేషన్ కార్డులు లేవని పింఛన్లు కూడా మంజూరు కాలేదని చెప్పారు. అధికారులు అర్హులైన గ్రామస్తులకు రేషన్ కార్డులు, పింఛను మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అరుణ్ కుమార్, సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక మండల కన్వీనర్ వాసిప్రకాశం, కో కన్వీనర్ రావి రమాతో పాటు పలువురు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం జనసేన తోనే సాధ్యం

- ప్రజా సమస్యలే జనసేన ఎజెండా
- ఓటు బ్యాంకు రాజకీయాలను ధీటుగా ఎదుర్కోవాలి
- జనసేన పార్టీ సోషల్ జస్టిస్ రాష్ట్ర కన్వీనర్ శివ శంకర్

**రాజధాని వార్తలు, గుంటూరు :** సామాజిక న్యాయం నేడు అన్ని రంగాల్లో విఫలమైందని, జనసేన పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యమని ఆ పార్టీ సోషల్ జస్టిస్ రాష్ట్ర కన్వీనర్ శివ శంకర్ అన్నారు.గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సోషల్ జస్టిస్ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నేటి రాజకీయ నాయకులు గేమ్ ప్లాన్ తో ప్రజలను కులాలుగా విడదీసి ఓట్లను రాబట్టుకుంటున్నారని, జనసైనికులు ఓటు బ్యాంకు రాజకీయాలను దీటుగా ఎదుర్కోవాలన్నారు.ఒకరేమో తనను సీఎం చేస్తే సమస్యలు పరిష్కరిస్తానని చెబుతుంటే... మరొకాయన ఎంతసేపటికి తన కొడుకును సీఎం చేసుకునేందుకు తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. రాజకీయాల్లో పదవులు అలంకారం కాదని.. రాజకీయ పదవులు అంటే సామాజిక బాధ్యత అన్నారు. సమాజంలో అన్ని వర్గాలు సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం లేకుంటే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. అయితే నేటి పాలకులు వాటిని పూర్తిగా విస్మరించడం బాధాకరమన్నారు. విద్య వైద్య రంగాల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందనే సాకుతో రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు గురియైనా ఏ ఒక్కరికి పట్టడం లేదన్నారు. ఇక ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. ఈ సదస్సులో జనసేన పార్టీ కోఆర్డినేటర్లు మాదా రాధా చిల్లపల్లి శ్రీనివాసరావు కమాల్ సయ్యద్ బాబు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**రాజధాని వార్తలు, విజయవాడ :** విజయవాడలో చిల్డ్రన్స్ స్కూల్స్ & ట్యూటోరియల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి విజయవాడ లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన మైలవరం నియోజకవర్గం కొండపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ విద్యానికేతన్ ప్రిన్సిపల్ మహమ్మద్ హాబీబుల్లా గారి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వసంత వెంకట కృష్ణ ప్రసాదు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన హాబీబుల్లా దంపతులకు పుష్ప గుచ్ఛాలతో అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పదవతరగతి విద్యా సంవత్సరంలో 10 కి 10 gpa మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వసంత కృష్ణ ప్రసాద్ గారు మెమెంటోలు, సర్టిఫికెట్లు ఇచ్చి అభినందించారు.

**మీరూ స్పందించండి**


మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి
యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లేందుకు రాజధాని వార్తలు వేదికగా నిలుస్తుంది.
మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా
వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో సహా
ఈ దిగువ ఉన్న వాట్సాప్ నంబర్లకు పంపించండి.

**94406 62699**

# ఐఎంఎఫ్ ప్రధాన ఆర్థికవేత్తగా గీతా గోపీనాథ్

**భారత్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుండగా, అంతర్జాతీయ ద్రవ్యనిధికి భారతసంతతికి చెందిన ఒక మహిళ ప్రప్రథమంగా ప్రధాన ఆర్థిక వేత్తగా నియమితులవడం ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించే అంశం. అంతకు ముందు మన దేశానికి చెందిన రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ రఘురామ్ రాజన్ కూడా ఐఎంఎఫ్ ప్రధాన ఆర్థిక వేత్తగా బాధ్యతలు నిర్వహించినవారే.. అయితే నిజాయితీపరులను, ఆర్థిక వేత్తలను ఉపయోగించుకోకుండా రాజకీయవేత్తలు భారత్‌ను అధ:పాతాళానికి తొక్కేస్తున్నారన్న విషయం దీంతో స్పష్టమవుతోంది.**





ఆమె

హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న భారత సంతతికి చెందిన గీతా గోపీనాథ్‌ను అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) సంస్థ ప్రధాన ఆర్థికవేత్తగా నియమించారు. ఈ విషయాన్ని ఐఎంఎఫ్ ట్విటర్ ద్వారా వెల్లడించింది. ఆమె మౌరీ ఓస్ట్ఫెల్డ్ స్థానంలో బాధ్యతలు చేపడతారు. మౌరీ ఈ ఏడాది చివరిలో రిటైర్ కాబోతున్నారు. కోల్‌కతాలో పుట్టిన ఆమె తొమ్మిదేళ్ల తర్వాత కేరళకు చేరుకున్నారు. అంతకుముందు ఢిల్లీ, హైదరాబాద్‌ల్లో ఉన్నారు.

ప్రస్తుతం ఆమె హార్వర్డ్ యూనివర్సిటీలోని ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ ఎకనమిక్స్‌లో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఆమె ఇంటర్నేషనల్ ఫైనాన్స్, మాక్రోఎకనామిక్స్‌లో పలు పరిశోధన చేశారు. ప్రధాన ఆర్థికవేత్త పదవిని చేపట్టబోతున్న మొదటి మహిళ కూడా ఆమే. గీతా గోపీనాథ్ నియామకం గురించి వెల్లడిస్తూ ఐఎంఎఫ్ చీఫ్ క్రిస్టీన్ లగార్డే.. "ప్రపంచంలోని ప్రముఖ ఆర్థికవేత్తలలో గీతా ఒకరు. ఆమె పాండిత్యం, మేధస్సు సాటిలేనివి. ఆర్థికశాస్త్రంలో ఆమెకు విస్తృతమైన అంతర్జాతీయ అనుభవం ఉంది" అని తెలిపారు. ఐఎంఎఫ్‌లోని ఈ పదవిలో నియుక్తులైన రెండో భారతీయురాలు గీత. ఆమెకు ముందు భారత రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ కూడా ఐఎంఎఫ్ ప్రధాన ఆర్థికవేత్తగా పని చేశారు. గతేడాది కేరళ ప్రభుత్వం గీతా గోపీనాథ్‌ను తమ రాష్ట్ర ఆర్థిక సలహాదారుగా నియమించుకుంది. కేరళ సీఎం పినరయి విజయన్ ఆమెను సలహాదారుగా నియమించినపుడు ఆయన పార్టీకి చెందిన వారే కొందరు దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఢిల్లీ నుంచి గ్రాడ్యుయేషన్**

డిగ్రీవరకు కేరళలో చదివిన ఆమె 1992లో ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన లేడీ శ్రీరామ్ కాలేజీ నుంచి ఎకనామిక్స్‌లో హానర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసి, 1994లో వాషింగ్టన్‌కు వెళ్లారు. 1996 నుంచి 2001 వరకు ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఆ తర్వాత 2001 నుంచి 2005 వరకు చికాగో యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. 2005లో ఆమె హార్వర్డ్ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. 2010లో ఆమె అదే యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. 2015 నుంచి ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ ఎకనమిక్స్‌లో ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గీతా గోపీనాథ్ అమెరికన్ ఎకనామిక్ రివ్యూ పత్రికకు సహ సంపాదకురాలిగా ఉన్నారు. ఆమె నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్ రీసెర్చ్‌లో ఇంటర్నేషనల్ ఫైనాన్స్ అండ్ మాక్రోఎకనమిక్స్ ప్రోగ్రామ్ కోడైరెక్టర్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గీతా అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభం, ద్రవ్య విధానాలు, మార్కెట్ సమస్యలపై సుమారు 40 పరిశోధనా వ్యాసాలు రాశారు.

ఆమె తండ్రి టీవీ గోపీనాథ్ రైతు, పారిశ్రామిక వేత్త, మైసూరుకు చెందిన రైతు మిత్ర వ్యవసాయి ఉత్పత్తి కంపెనీ లిమిటెడ్‌కు ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. ఆమె కృషితోనే ఆ స్థానానికి చేరుకుందని ఆయన తెలిపారు. 1971లో పుట్టిన ఆమె క్యాట్ పరీక్షలో ఉత్తీర్ణురాలై వాషింగ్టన్ వర్సిటీలో పీహెచ్‌డీ చేశారు. ఆమె భారత్ వచ్చేద్దామని అనుకుంటుండగా, తమిళనాడు క్యాడర్ 1996 యూపీఎస్సీ టాపర్, ఢిల్లీ వర్సిటీలో క్లాస్‌మేట్ అయిన ఇక్బాల్ ధలీవాల్‌కు పబ్లిక్ అఫైర్స్‌లో స్కాలర్‌షిప్ రావడంతో అక్కడే ఉండాలని నిర్ణయించుకున్నారు. దీంతో మళ్లీ క్యాట్ రాసి ప్రిన్స్‌టన్ వర్సిటీలో రెండేళ్లు చదివారు. ప్రస్తుతం ఆయన మస్సాచుసెట్స్‌లోని అబ్దుల్ లతీఫ్ జమీల్ పవర్టీ యాక్షన్ లాబ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. గీత రోజుకు 15 గంటలపాటు పనిచేస్తుందని, వారిద్దరికీ 15 ఏళ్ల కుమారుడు ఉన్నారన్నాని గోపీనాథ్ వెల్లడించారు. తండ్రిగోపీనాథ్ 82ఏళ్ల వయస్సులో రైతుల ఆర్థికాభివృద్ధి కోసం పాటుపడుతుంటే ఆమె కుమార్తె ఐఎంఎఫ్‌కు ఎంపిక అవ్వడా ఏమిటి ? అని రైతుమిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఛైర్మన్ శంతకుమార్ ప్రశంసించారు.

## కాలమ్

### మైండ్ బ్లాక్..

ఏంరా మల్లయ్య అచ్చే దిన్ అంటివి..పెట్రోల్ ఏమో పక్కింటోని పగ లెక్క పెరుగుతనే ఉన్నది!!
అరే రామయ్య ఇది అచ్చే దిన్ కే బాప్ రా!!
మీకే అర్థమైతలేదు..
పెట్రోల్ ధర వంద అయిందనుకో
మనసంటోడు బండ్లు బంజరిదొడ్లె వెట్టి బస్సులపోతడు..
అప్పుడు పొల్యూషన్ తగ్గి స్వచ్ఛ భారత్ కల సాకారమైతది..
ఇగ చిన్న చిన్న దూరంల పనివడితే కాళ్లకు పనిజెప్తంగదా..ఆరోగ్యం మంచిగుంటది..
అంటే 'ఆయుష్మాన్ భారత్' సాకారమైనట్లే గదా..
ఇగ వట్టిగ బండివట్టుకొని తిరిగేటోళ్లు ఇంటిపట్టుననే ఉంటరు...ఇంట్ల పెళ్లాం పిల్లల పోరు భరించలేక ఓ మూలకు గుసోని ధ్యానం..యోగా జేత్తరు..
మందు తాగెతందుకు కూడా నడ్సుకుంటవోతరు..డ్రంక్ అండ్ డ్రైవ్ బాధ ఉండదు.. ఫైన్ గట్టే పైసల్తోటి ఇంకో క్వార్టర్ అత్తది..!!
ఇగ భార్యలను షాపింగ్ తీసుకపోవాలంటే బస్సులవోతం డైరెక్ట్ గా ఏ షాప్ కు పోవన్నో ఆషాప్కే పోతం..కొనాల్సినయే కొంటం!!
ఇప్పుడుజెప్పురా రామయ్య ఇది గాదా అచ్చే దిన్..
అవ్ రా మల్లయ్య గా సార్ కు సంసారం లేకున్నా ఎంత మంచిగ ఆలోచనజేసింద్రా మనగురించి!!



మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద డివైడర్లు ఏర్పాటుచేసినా ఆగని భారీ వాహనాల తాకిడి

# రాష్ట్ర జేఏసీ సమావేశానికి కార్యాచరణ రూపకల్పన

**చైర్మన్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అడ్డాల సుబ్బరాజు**


**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** మన స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉద్యోగ జేఏసీ తరపున అందరు ఉద్యోగులకు, అన్ని జిల్లా ల కార్యవర్గ సభ్యులకు, సూపర్వైజర్ యూనియన్ వారికి, అన్ని యూనియన్‌లకు ఇదే మా విన్నపం. మన శాఖలో ఉన్నతాధికారుల నియంతృత్వ పోకడలు సృతిమించాయి. ఉద్యోగులను బానిసలుగా చూస్తూ కనీస మనశ్శాంతి లేకుండా చేస్తున్నారు. అడిగేవారు లేరని ఇష్టానుసారం గా ఉద్యోగులను రాచి రంపాన పెడుతున్నారు. చివరకు ఉద్యోగ భద్రత లేక, నిరాశా,నిస్పృహ లతో బి.పి., గుండెపోటు, మెంటల్ టెన్షన్ లకు గురి అవుతున్నారు. ఇటీవలే ఒక సూపర్వైజర్ ఆత్మహత్య, మరొకరు అట్టి ప్రయత్నం చేయడం అందరికీ తెలిసిందే. ఏ శాఖ లో లేని విధం గా మన శాఖ మొత్తాన్ని జిల్లా కలెక్టర్లకు అప్పగించి వారి ద్వారా మనల్ని పీల్చి పిప్పి చేయిస్తున్నారు. అంతేకాకుండా ఇష్టానుసారం రూల్స్ కి వ్యతిరేకం గా అక్రమంగా డిప్యుటేషన్‌లు వేసినా కిమ్మన కుండా జాయిన్ అయి పనిచేస్తున్నారు. ఏసీడీపీఓ పోస్టులు రద్దు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. దీనివలన 165 ప్రమోషన్ లు కోల్పోతామని వివరించారు. మన శాఖ మొత్తాన్ని కన్సల్టెంట్స్ కి అప్పగించి వాళ్ళ ద్వారా మనల్ని వేధిస్తున్నారు. ఎవరైనా ఏసీడీపీఓ లేదా సూపర్వైజర్, ఏడబ్ల్యూడబ్ల్యూ గట్టిగా మాట్లాడితే వారి ప్రాజెక్ట్ లేదా సెక్టార్ డాటాను కక్షపూరితంగా తొలగించి భయపెడుతున్న విషయం మా దృష్టికి వచ్చిందని, మనం ఏ డాటా పంపాము? ఎంత ఇండెంట్ పెట్టాము? ఎంత సప్లయ్ అయింది? ఎంత కు బిల్లు చెల్లించారు? మొ. అన్ని వివరాలు ప్రతి ఒక్కరికీ తెలియాలి. అన్నింటికంటే దారుణం ఏమిటంటే ఒక సూపర్వైజర్ ఆత్మహత్య విషయమై కలెక్టర్ గారు పంపించిన నివేదికపై ఇంతవరకూ ఏ చర్యలు లేవు. అందువలన ఈ విషయమై అందరి మద్దతుతో, త్వరలో జరుగబోయే రాష్ట్ర జేఏసీ సమావేశంలో ఒక కార్యాచరణ ను రూపొందించి మన సమస్యలను, అధికార్ల నిరంకుశ వైఖరిని ఎదుర్కొనుటకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



సుబ్బరాజు ఫైల్

# అంబానీని పారిపోకుండా చూడండి

**భా**రత వ్యాపార దిగ్గజాల్లో ఒకరిపై సంచలన పిటిషన్ సుప్రీంకోర్టులో పడింది. సుమారు 45 వేల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుని సతమతమవుతున్న పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ మరో ఇరకాటంలో చిక్కుకున్నారు. ఆయనతో పాటుగా ఆర్ కామ్ కంపెనీకి చెందిన ఇద్దరు సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు దేశం వదిలిపెట్టి పారిపోకుండా చూడాలని స్వీడిష్ టెలికాం కంపెనీ ఎరిక్ సన్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఇదివరకే ఒప్పుకుని చెల్లించకుండా ఎగ్గొట్టిన రూ.550 కోట్ల బకాయీ విషయంలో చట్టాన్ని దుర్వినియోగం చేశారని ఎరిక్ సన్ ఆరోపించింది. ఈ పిటిషన్ దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది.




వ్యాపార సేవల కింద అనిల్ అంబానీ ఎరిక్‌సన్‌కు సొమ్ము బకాయి పడ్డారు. నిజానికి అనిల్ అంబానీ బకాయి రూ.1600 కోట్లు కాగా – కోర్టు మధ్యవర్తిత్వంతో ఎరిక్ సన్ ఆ మొత్తాన్ని రూ.550 కోట్లకు తగ్గించింది. ఆ సొమ్ము చెల్లించాల్సిన గడువు సెప్టెంబర్ 30న దాటిపోవడంతో ఎరిక్ సన్ మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తన పిటిషన్లో ఎరిక్ సన్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఈ దేశ చట్టాలంటే గౌరవం లేదు.. చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారు అని ఎరిక్ సన్ తన పిటిషన్ లో విమర్శించింది. వారిపై కోర్టుధిక్కార నేరం కింద చర్యలు చేపట్టాలని వారు దేశం వదిలి పారిపోకుండా నిరోధించాలని కోరింది. కాగా ఆర్ కామ్ కంపెనీ ఈ పిటిషన్ పై స్పందించింది. ఈ పిటిషన్ అనవసరమని మరో 60 రోజుల సమయాన్ని కోరుతామని స్టాక్ ఎక్స్ చేంజికి రాసిన ఓ లేఖలో తెలిపింది. సోదరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ జియోతో అనిల్ అంబానీ రూ.25 వేల కోట్ల ఆస్తుల అమ్మకం ఒప్పందం చేసుకున్నప్పటికీ టెలికాం మంత్రిత్వశాఖ అభ్యంతరాల కారణంగా అది చిక్కుల్లో పడింది. దీంతో అనిల్ అంబానీ అప్పుల ఊబిలోనే ఉండిపోయారు.

# రూరల్ బ్యాంకుల కుదింపు

**న్యూఢిల్లీ :** మూడు బ్యాంకులను విలీనం చేసినట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం.. తాజాగా గ్రామీణ బ్యాంకులపై దృష్టి సారించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న 56 రూరల్ బ్యాంకులను 36కి తగ్గించే క్రమంలో భాగంగా మరోసారి విలీనానికి పూనుకుంది. దీనికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్రం చర్చలు ప్రారంభించిందని ఆర్థిక మంత్రిత్వ శాఖవర్గాలు వెల్లడించాయి. కేంద్రం ప్రకటన కు అనుగుణంగా ఇప్పటికే గ్రామీణ బ్యాంకులను ప్రమోటింగ్ చేస్తున్న ప్రధాన బ్యాంకులు ప్రత్యేక రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసుకున్నాయని ఆయన చెప్పారు. ఈ నెల మొదట్లో బ్యాంక్ ఆఫ్ బరోడా.విజయా బ్యాంక్, దేనా బ్యాంకులను విలీనం చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 56గా ఉన్న ఆర్ఆర్‌బీలను 36లకు కుదించడం ద్వారా పనితీరు మెరుగుపరుచడంతో పాటు అధిక ఉత్పాదకత, ఆయా బ్యాంకులను ఆర్థికంగా బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో విస్తారంగా సేవలు అందించడానికి వీలు పడుతుందన్నారు. చిన్నస్థాయి రైతులు, వ్యవసాయ కూలీలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కళాకారులను ఆర్థికంగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 1976లో ఆర్ఆర్‌బీలకు అంకురార్పణ జరిగింది. అలా ఏర్పడిన బ్యాంకులు..కేంద్ర, రాష్ట్ర, స్పాన్సర్ బ్యాంకుల నుంచి మాత్రమే నిధులను సేకరించే అవకాశం మాత్రమే ఉన్నది. ప్రస్తుతం ఆర్ఆర్‌బీల్లో కేంద్రానికి 50 శాతంవాటా ఉండగా, ప్రమోట్ చేస్తున్న బ్యాంకులకు 35 శాతం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు 15 శాతం వాటా ఉన్నది. ఆర్ఆర్‌బీ చట్టానికి లోబడి ఆయా సంస్థల్లో వాటా విక్రయానికి సంబంధించి కేంద్రం, ప్రమోట్ చేస్తున్న బ్యాంకుల సంయుక్తంగా 51శాతం కంటే తగ్గకుండా పరిమితి విధించారు. మార్చి 2005లో 196గా ఉన్న ఆర్ఆర్‌బీలు ఆ తర్వాతి ఏడాదినాటికి 133కి తగ్గాయి. ఆ తర్వాతి క్రమంలో 105కి తగ్గిన బ్యాంకులు మార్చి 2012 నాటికి 82కి కుదించింది కేంద్ర ప్రభుత్వం. మరోదఫా విలీనం చేయడంతో ప్రస్తుతం సంఖ్య 56కి చేరాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 21,200 శాఖలు కలిగివున్న ఆర్ఆర్‌బీల నికర లాభం ఏడాది ప్రాతిపదికన 17 శాతం పెరిగి రూ.2,950 కోట్లకు చేరుకున్నాయి. రుణ వితరణ విషయానికి వస్తే 15 శాతం పెరిగి రూ,3.5 లక్షల కోట్లకు చేరాయి.

# ఏటీఎంలో చిరిగిన నోట్లు

**ఆరిలోవ(విశాఖ తూర్పు) :** ఏటీఎంలలో చిరిగిన నోట్లు వస్తే ఎవర్ని అడగాలో తెలియక ఖాతా దారులు లబోదిబోమంటున్నారు. ఆరిలోవ బాలాజీనగర్‌లో బ్యాంక్ ఆఫ్ ఇండియా(బీవోఐ) ఏటీఎం ఏర్పాటు చేశారు. అందులో రెండు రోజుల నుంచి చిరిగిపోయిన రూ.2000 లు నోట్లు వస్తున్నాయి. దీంతో ఇక్కడ విత్‌డ్రా చేసిన ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. బాలాజీనగర్‌కు చెందిన ఒమ్మి గోవర్ధనరావు అనే యువకుడు బుధవారం రాత్రి 7 గంటల సమయంలో ఈ ఏటీఎంలో రూ.20,000లు విత్‌డ్రా చేశాడు. అన్నీ రూ.2000లు నోట్లు వచ్చాయి. వాటిలో ఒక నోటు రెండు ముక్కలు అతికించి ఉన్నది వచ్చింది. ఆ నోటును మరో వ్యక్తి ఖాతాలో వేయడానికి వేరే బ్యాంకు డిపాజిట్ మెషిన్‌లో పెట్టగా ఈ నోటును తిరస్కరించింది.



గురువారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇదే ప్రాంతానికి చెందిన ఎల్.రమణ అనే మరో యువకుడు ఇదే ఏటీఎంలో రూ.రెండు వేలు విత్‌డ్రా చేవాడు. అతనికి కూడా చిరిగిపోయిన రూ.2000 నోటుకు ప్లాస్టరు అంటించి వచ్చింది. మధ్యాహ్నం సమయంలో రవీంద్రనగర్‌కు చెందిన శ్రీనివాస్ ఇక్కడ రూ.14,000లు విత్‌డ్రా చేశారు. అతనికి వచ్చిన 7 రూ.2000లు నోట్లులో 3 నోట్లు చిరిగిపోయి ఉన్నాయి. దీంతో వీరంతా వెంకోజీపాలెంలో ఉన్న బీవోఐ బ్యాంకుకు వెళ్లి మేనేజరును సంప్రదించగా.. నగదు డిపాజిట్ తాము చేయడం లేదని, ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించేశామని, తమకు సంబంధలేదని తేల్చి చెప్పేశారు. సాయంత్రం నగదు పెట్టడానికి ఈ ఏటీఎం వద్దకు వచ్చిన ఏజెంట్లను బాధితులు నిలదీశారు. బ్యాంకు ఇచ్చిన నగదు నోట్ల కట్టలనే తాము ఇందులో నింపుతామంటూ వారు తప్పించుకొని వెళ్లిపోయారు. **బ్యాంకు అధికారులు, ప్రైవేట్ ఏజెన్సీ సిబ్బంది కలిసి ఖాతాదారులతో ఆటలాడుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.**

# పెద్ద నోట్ల రద్దు తప్పుడు నిర్ణయం : గీతాగోపీనాథ్

**న్యూఢిల్లీ :** అభివృద్ధి చెందుతున్న దేశానికి పెద్దనోట్ల రద్దు నిర్ణయం సరైన ఆలోచన కాదని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) ముఖ్య ఆర్థికవేత్త గీతా గోపీనాథ్ స్పష్టం చేశారు. భారత్‌లో సర్క్యులేషన్‌లో ఉన్న నగదు దేశ జీడీపీలో 10 శాతం కాగా, జపాన్‌లో అది 60 శాతమని ఆమె తెలిపారు. అదంతా నల్లధనం లేదా అవినీతి సొమ్మని ఎలా అనగలమని ఆమె ప్రశ్నించారు. 2016, నవంబర్ 8న ప్రధాని మోడీ తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయంపై గతేడాది డిసెంబర్ 22న బిజినెస్ స్టాండర్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గీతా గోపీనాథ్ తన అభిప్రాయాలను వెల్లడించారు. ఏ ఒక్క స్థూల ఆర్థికవేత్త కూడా నోట్ల రద్దును సమర్థించరని ఆమె తేల్చి చెప్పారు. ఆర్థిక వ్యవస్థను సంస్కరించేందుకు వస్తు,సేవల పన్ను(జీఎస్టీ) సరైందేనని ఆమె అన్నారు. అయితే, నోట్ల రద్దులాంటి తప్పుడు నిర్ణయంతో కాలాన్ని వృథా చేయడంకన్నా జీఎస్టీని అమలులోకి తేవడానికి తగినంత సమయం తీసుకొని ఉండే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నెల 1న ఐఎంఎఫ్ ఆర్థికవేత్తగా నియామకం పొందే వరకూ గీతా గోపీనాథ్ కేరళలోని వామపక్ష ప్రభుత్వానికి ఆర్థిక సలహాదారుగా పని చేశారు.

## జనవరి నుంచి పాత కార్డులు చెల్లవు

**చిప్ ఆధారిత డెబిట్, క్రెడిట్ కార్డులు పొందాలి**



**న్యూఢిల్లీ :** వచ్చే ఏడాది జనవరి నుంచి చిప్ లేని డెబిట్, క్రెడిట్ కార్డులు చెల్లుబాటు కావని బ్యాంకులు వినియోగదారులకు సందేశాలు పంపుతున్నాయి. భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) నూతన నిబంధనల ప్రకారం డిసెంబర్ 31 నాటికి బ్యాంకు ఖాతాదారులు చిప్ ఆధారిత ఈఎంవీ డెబిట్, క్రెడిట్ కార్డులకు అప్‌గ్రేట్ కావాలని బ్యాంకులు వినియోగదారులను కోరుతున్నాయి. ఈలోగా పాత డెబిట్, క్రెడిట్ కార్డుల స్థానంలో చిప్ ఆధారిత కార్డులు పొందాలని సూచిస్తున్నాయి. చిప్ రహిత కార్డులను హ్యాకర్లు సులభంగా హ్యాక్ చేయడం, క్లోనింగ్ చేయడం ద్వారా ఆర్థిక మోసాలకు పాల్పడుతూ ప్రజల సొమ్మును దోచేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే వినియోగారుల సొమ్ముకు భద్రత కల్పించాలనే ఉద్దేశంతో చిప్ ఆధారిత కార్డులను మాత్రమే అనుమతించాలని ఆర్‌బీఐ బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. మాగ్నెటిక్ స్ట్రిప్ కార్డులతో పోలిస్తే ఈఎంవీ చిప్ ఆధారిత డెబిట్, క్రెడిట్ కార్డులు భద్రత కలిగి ఉన్నాయని ఆర్‌బీఐ పేర్కొంటోంది.

## 15 నుంచి హజ్ దరఖాస్తులు

**హైదరాబాద్ :** హజ్ యాత్రకు ఈ నెల 15



నుంచి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు హజ్ కమిటీ అధ్యక్షుడు మసీహుల్లాఖాన్ వెల్లడించారు. ప్రతి ఏటా దరఖాస్తు ప్రక్రియ నవంబర్‌లో ప్రారంభమవుతుండగా.. ఈ సారి నెల రోజుల ముందే మొదలు కానుందని తెలిపారు. వచ్చే ఏడాది హజ్‌కు వెళ్లాలనుకునే యాత్రికులు హజ్ కమిటీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నేడు రామినేని ఫౌండేషన్ పురస్కారాలు ప్రదానం

**రాజధాని వార్తలు, మంగళగిరి :** ప్రతిష్టాత్మకమైన డాక్టర్ రామినేని ఫౌండేషన్-2018 పురస్కారాలను 7వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఆత్మకూరు బైపాస్‌లోని సీకే కన్వెషన్ హాల్‌లో ప్రదానం చేస్తామని ఫౌండేషన్ చైర్మన్ ధర్మప్రచారక్ రామినేని, కన్వీనర్ ప్రాతూరి నాగభూషణం తెలిపారు. గుంటూరు జిల్లాలో జన్మించి అమెరికాలో స్థిరపడ్డ డాక్టర్ రామినేని అయ్యన్న చౌదరి పేరిట ఫౌండేషన్ స్థాపించి ప్రతి ఏటా వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిని గుర్తించి పురస్కారాలతో ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ ఏడాది బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, కోచ్ పుల్లెల గోపీచంద్‌కు విశిష్ట పురస్కారం, సహస్రావధాని గరికపాటి నరసింహారావు, సినీ దర్శకుడు నాగఅశ్విన్ రెడ్డి, తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న చొక్కాపు వెంకట రమణలకు విశేష పురస్కారాలు అందజేస్తున్నామని వివరించారు.


# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్: 9440662699

వెంకటపాలెం
సాయిలాస్య రియల్‌ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 95151 53939

## షాప్స్

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

## విద్యా సంస్థలు

ఐనవోలు
విఐటీ-ఏపీ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2343000

## ఇతరములు

ఓంశ్రీ సాయిరాం రిజిస్ట్రేషన్ కన్సల్‌టెన్సీ & సర్వీసెస్ అన్ని రకముల దస్తావేజులు, అగ్రిమెంట్లు వ్రాయబడును. స్టాంపులు అమ్మ బడును. అన్ని రకముల మోటారు వాహనములకు ఇన్సూరెన్స్ కట్టించు కొనబడును.
**పాపన చక్రవర్తి డాక్యుమెంట్ రైటర్**
ఫోన్ 9502424704, 08645 244992
సబ్- రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురు, తుళ్లూరు

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

## హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్: 0866-2475087

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333


నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 7680994755

# రమ్యకపర్ధిని శైలసుతే...





### శ్రీదుర్గాదేవి, అశ్వయుజ శుద్ధ పాడ్యమి, బుధవారం

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని స్వర్ణకవచాలంకృత శ్రీ కనకదుర్గాదేవిగా అలంకరిస్తారు. పూర్వం మాధవవర్మ మహారాజు విజయవాటికాపురిని ధర్మం నాలుగుపాదాల ఉండేట్లు అత్యంత జనప్రియంగా పరిపాలన సాగిస్తుండేవాడు. అతను గొప్ప దేవీ భక్తుడు. ఒకరోజు రాజకుమారుడు నగర సందర్శనం సమయంలో అతని రథచక్రాల కింద ఒక బాలుడు ప్రమాదవశాత్తు పడి మరణించాడు. ఆ బాలుడి తల్లిదండ్రులు దు:ఖించి రాజును న్యాయం చేయమని కోరగా, అంత రాజు విచారించి తన కుమారుడే ఈ దుర్గతికి కారణమని తెలుసుకొని మరణ శిక్ష విధించెను. రాజు ధర్మనిరతికి మెచ్చి అమ్మవారు (దుర్గాదేవి) మృతి చెందిన బాలునికి ప్రాణబిక్ష పెట్టి విజయవాటికాపురి నందు కొన్ని ఘడియలుపాటు కనకవర్షము కురిపించింది. అప్పటి నుండి శ్రీ అమ్మవారు కనకదుర్గగా కొలవబడుతుంది.



### శ్రీ అన్నపూర్ణాదేవి , ఆశ్వయుజ శుద్ధ షష్ఠి, సోమవారం

శ్రీ అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. అన్నపూర్ణా దేవి సకలజీవరాశులకు ఆహారాన్ని అందించే దేవత. అన్నం పరబ్రహ్మ స్వరూపం, అన్నం సర్వజీవనాధారం. అలాంటి అన్నాన్ని ప్రసాదించేది అన్నపూర్ణాదేవి. ఈ తల్లి ఎడమ చేతిలో ఉన్న బంగారు పాత్రలో ఉన్న అమృతాన్నమును, వజ్రాలు పొదిగిన గరిటతో తన భర్త అయిన ఈశ్వరునికే భిక్షం వేసిన మహాతల్లి-అన్నపూర్ణేశ్వరి! సకల చరాచర జీవరాశులకీ ఆహారాన్నందించే తల్లి. లోకంలో ఆకలిని తీర్చటంకన్నా మిన్న ఏదీ లేదు. అందుకే అన్నిదానాలకన్నా అన్నదానం గొప్పదంటారు.



### శ్రీ బాలత్రిపురసుందరీదేవి, ఆశ్వయుజ శుద్ధ విదియ, గురువారం

శ్రీ అమ్మవారికి శ్రీ బాలత్రిపుర సుందరీ దేవిగా అలంకరిస్తారు. బాలాదేవి ఎంతో మహిమాన్వితమైనది. శ్రీ బాలామంత్రం సమస్త దేవీమంత్రాల్లోకి గొప్పది,ముఖ్యమైనది. అందుకే శ్రీవిద్యోపాసకులకి మొట్టమొదటి బాలామంత్రాన్ని ఉపదేశిస్తారు. మహాత్రిపురసుందరీదేవి నిత్యం కొలువుండే పవిత్రమైన శ్రీ చక్రంలోమొదటి ఆమ్నాయంలో ఉండే మొదటి దేవత ఈ బాలాదేవి. అందుకే ముందుగా బాలాదేవి అనుగ్రహం పొందితేనే మహాత్రిపుర సుందరీ దేవి అనుగ్రహాన్ని పొందగలం.



### శ్రీ మహాలక్ష్మీ దేవి , ఆశ్వయుజ శుద్ధ సప్తమి మంగళవారం

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీమహాలక్ష్మిగా అలంకరిస్తారు. మంగళప్రదమైన దేవత ఈ మహాలక్ష్మీదేవి. దుర్గా సప్తశతి అంతర్గతమైన దేవి ఆదిపరాశక్తి మహాకాళి. మహాలక్ష్మీ, మహాసరస్వతీ అనే రూపాల్ని ధరించి దుష్టరాక్షస సంహారాన్ని చేశారు. మూడు శక్తుల్లో ఒక శక్తైన మహాలక్ష్మీ అమితమైన పరాక్రమాన్ని చూపించి హాలుడు అనే రాక్షసుడిని సంహరించింది. లోక స్థితికారణిగా ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన, గజలక్ష్ములుగా వరాలు ప్రసాదించే అష్టలక్ష్మీ సమిష్టి రూపమైన అమృతస్వరూపిణిగా దుర్గమ్మ మహాలక్ష్మీదేవిగా దర్శనమిస్తారు.

### శ్రీగాయత్రీదేవి, అశ్వయుజ శుద్ధ తదియ శుక్రవారం


శ్రీఅమ్మవారిని శ్రీ గాయత్రీదేవి అలంకరిస్తారు. సకల మంత్రాలకీ మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధిపొందిన ఈ గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ పంచ ముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్ఠానదేవత. ఈ తల్లి శిరస్సుయందు బ్రహ్మ, హృదయంనందు విష్ణువు, శిఖయందు రుద్రుడు నివసిస్తుండగా ఈమే త్రిమూర్త్యాంగా వెలుగొందుచున్నది. సమస్త దేవతా మంత్రాలకీ ఈ గాయత్రీమంత్రంతో అనుబంధంవుంది. అందుకే ఆయా దేవతల ములమంత్రాలతో గాయత్రిని చేర్చి ఉపాసన చేయుటం జరుగుతుంది. సమస్తమైన దేవతలందరికీ నివేదన చేయబోయే పదార్థాలన్నీ గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తరువాతే ఆయా దేవుళ్ళకి నివేదన చేయబడతాయి. వరదాభయహస్తాలు ధరించి గాయత్రిగా దర్శనమిస్తుంది.





### శ్రీ దుర్గాదేవి, ఆశ్వయుజ శుద్ధ అష్టమి, బుధవారం

శ్రీ అమ్మవారిని శ్రీదుర్గాదేవిగా అలంకరిస్తారు. దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో దుర్గముడు అనే రాక్షసుణ్ణి సంహరించింది అష్టమితిథి రోజునే. అందుకే ఆ తల్లి దుర్గ అని కీర్తించబడింది. ఆ అష్టమిని దుర్గాష్టమి అని అంటారు.
దేవి దర్శనంతో దుర్గతుల నుంచి తప్పించుకోవచ్చు అనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. దేవి త్రిశూలం ధరించి సింహవాహనంపై అధిష్ఠించి వుంటుంది.



### శ్రీ లలితాత్రిపుర సుందరీ దేవి , ఆశ్వయుజ శుద్ధ చవితి, శనివారం

శరన్నవరాత్రి మహోత్సవములలో శ్రీ అమ్మవారిని శ్రీలలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరిస్తారు. త్రిమూర్తులకన్నా పూర్వం నుంచే ఉన్నది కాబట్టి త్రిపురసుందరి అని పిలువబడుతోంది. ఈదేవియే శ్రీచక్ర అధిష్ఠానశక్తిగా, పంచదశాక్షరీ మహామంత్రాధిదేవతగా తనని కొలిచే భక్తుల్ని, ఉపాసకుల్ని అను గ్రహిస్తోంది. లక్ష్మీదేవి, సరస్వతీదేవి ఇరువైపులా వింజామరలతో సేవిస్తూవుండగా చిరుమందహాసంతో, భక్తిపావనాన్ని చిందే చెరకుగడను చేతపట్టుకొని శివుని వక్షస్థలంపై కూర్చొని దేవి దర్శమిస్తుంది.



### శ్రీ మహిషాసుర మర్దనీదేవి, ఆశ్వయుజ శుద్ధ నవమి/దశమి గురువారం

శ్రీ అమ్మవారిని శ్రీ మహిషాసుర మర్దనీ దేవిగా అలంకరిస్తారు.
చండీసప్తశతిలో దుర్గాదేవి అష్టభుజలతో, దుష్టరాక్షసుడైన మహిషాసురుడిని సంహరించి లోకోపకారం చేసిన ఘట్టం వర్ణితమైంది. సింహవాహినిగా రూపొందిన శక్తి వికటాట్టహాసంచేసి, మహిషాసురిడి సేనాపతులైన చిక్షరుడు, చాయరుడు, ఉదగ్రుడు, భాష్కలుడు, బిడాలుడు వంటి రాక్షసులందరినీ సంహరించింది. ఆతర్వత జరిగిన యుద్ధంలో ఆ దేవి అవలీలగా మహిషాసురుణ్ణి చంపి, అదే స్వరూపంతో కీలాద్రిమీద స్వయంభువైనది.


### శ్రీసరస్వతీ దేవి, ఆశ్వయుజ శుద్ధ పంచమి, ఆదివారం

మూలా నక్షత్రం రోజున శ్రీ అమ్మవారిని శ్రీ సరస్వతీదేవిగా అలంకరిస్తారు. మూలా నక్షత్రం అమ్మవారి జన్మనక్షత్రం. మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతిగా త్రిశక్తి స్వరూపిణియైన దుర్గాదేవి తన అంశలోని నిజస్వరూపాన్ని సాక్షాత్కరింపచేయడమే మూలా నక్షత్రంనాడు చేసే అలంకార ప్రత్యేకత. చింతామణి, జ్ఞాన,నీల,ఘట, కిణి, అంతరిక్ష మహా సరస్వతులుగా సప్త నామాలతో కొలువులందుకొనే వాగ్దేవి ప్రాణుల నాలుకపై నర్తించే బుద్ధి ప్రదాయిని. మూలా నక్షత్రం నుండి విజయదశమి వరకు విశేష పుణ్యదినాలుగా ఆరాధిస్తారు.



### రాజరాజేశ్వరీదేవి, ఆశ్వయుజ శుద్ధ దశమి

శ్రీ అమ్మవారిని శ్రీరాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు. రాజరాజేశ్వరీదేవి సింహాసనంపై ఆసీనురాలై వుంటుంది. షోడశ మహామంత్ర స్వరూపిణి,మహాత్రిపురసుందరి,శ్రీచక్ర అధిష్టానదేవత శ్రీ రాజరాజేశ్వరీదేవి. విజయదశమి అపరాజితాదేవి పేరు మీద ఏర్పడింది. విజయాన్ని సాధించింది కాబట్టి విజయ అని అంటారు.
శ్రీ చక్ర అధిష్ఠాన దేవత శ్రీ లలితాదేవి రాజరాజేశ్వరీదేవి. పరమశాంతి స్వరూపంతో చిరునవ్వులు చిందిస్తూ చెరకుగడ చేతితో పట్టుకొని దర్శనమిస్తుంది. మణిద్వీపంలో శ్రీపురంలోని చింతామణి గృహమధ్యస్థం ఆమె నివాసం సువర్ణ సింహాసనంమీద ఉంటుందని ప్రతీతి. ఈ విజయదశమినాడు అమ్మవారిని సేవిస్తే అన్నింటా విజయం సాధిస్తారు.



# బిగ్‌బాస్ ఈ ప్రోగ్రాంలు వద్దు..









**అసలే కోతి, కల్లుతాగి, ఆపై నిప్పులపై నడిచినట్లు, టీవీ ఒక ఇడియట్ బాక్స్, అందులో అయితే సినిమాలు, తైతక్కలాడే డ్యాన్సులు, లేదంటే మహిళా విలన్లతో సీరియల్స్.. వీటితో ఇప్పటికే సమాజం నానా అవస్థలు ఎదుర్కొంటోంది. దీనికి తోడు విదేశాల్లో మొదలైన లైవ్ షోలు ..**

నడిరోడ్డుపై మర్డర్ జరుగుతున్నా.. ఒక్కక్షణం ఆగని ప్రజలు, అపార్టుమెంటు పక్కపోర్షన్‌లో ఎవరు ఉంటున్నారో ఆసక్తి కనపరచని సగటు ప్రేక్షకుడు రాత్రి అయితే మాత్రం బిగ్‌బాస్ హౌస్‌లో ఏం జరుగుతుందోనని టీవీకి అతుక్కుపోవడం.. వాస్తవానికి ఒక సినిమా డబ్బింగ్ లేదా రీమేకింగ్ చేస్తున్నామంటే అందులో వినోదం ఎంతుంది ? విజ్ఞానం ఏమేరకు అందుతుందనేది ఆలోచించడం ప్రొడ్యూసర్ల బాధ్యత. ఉదాహరణు అమితాబ్ ఆధ్వర్యంలో జరిగిన కౌన్‌బనేగా కరోడ్‌పతి సూపర్ డూపర్ సక్సెస్ అయింది. విద్యార్థులు, యువత చాలా మంది ఆ కార్యక్రమాన్ని చాలా ఉత్సాహంగా తిలకించారు. అయితే ఈ బిగ్‌బాస్ మాత్రం ఇంట్లో చిచ్చుపెట్టిందనే చెప్పవచ్చు. గొప్ప వినోదం అంటూ టీవీలకు అతుక్కుపోయేవాళ్లు ఉన్నట్టే ఇంత దారుణమైన బుల్లితెర షో వేరొకటి లేనేలేదని విమర్శించేవాళ్లు అంతకుమించి ఉన్నారు. అసలు ఈ షో వస్తే అసహ్యించుకుని టీవీలు కట్టేసే వాళ్లకు కొదవేం లేదు. రాత్రి వేళల్లో గంటన్నర పాటు షోకి కళ్లు అతికించి ఇల్లాళ్లు ఈ షో చూడడం వల్ల కొంప కొల్లేరయిపోతోందనే మొగుళ్ల వ్యథ బయటపడుతోంది. ఇప్పటికే అనేక ఒత్తిళ్లతో సతమతమవుతూ ఇంటికొచ్చే ఉద్యోగులు బిగ్‌బాస్ చూస్తుంటే వినోదం బదులు విరక్తి కలిగించిందన్న దారుణ విమర్శ వినిపించింది

బిగ్ బాస్ షోపై దక్షిణాదిలో పలు చోట్ల నిరసనలు - కోర్టు కేసులు ఉన్నాయి. సంస్కృతి సంప్రదాయాలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే తమిళనాడులో అయితే బిగ్ బాస్ షోకి బోలెడన్ని ఆటంకాలు కలిగాయి. ప్రస్తుతం తెలుగు నాట మొగుడు-పెళ్లాల కాపురాల్లో చిచ్చుపెడుతున్న గంటన్నర లాంగ్ షోపైనా తీవ్ర విమర్శలున్నాయి. కచ్చితంగా ఈ షో మనుష్యుల బలహీనతలు పెంచి పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఎవరో వస్తారు.. వాళ్లకు నచ్చినట్టు బిహేవ్ చేస్తారు. తోచిందే మాట్లాడతారు. తిక్క వేషం వేస్తారు. అలాంటప్పుడు అందులో ఏం వినోదం ఉంది? బిగ్ బాస్ సీక్రెట్ టాస్క్ లు పేరుతో ఏవేవో వెకిలి పనులు చేయిస్తుంటారు. అవన్నీ గొప్ప ఎంటర్ టైన్ మెంట్ అనే అనుకోవాలా? వివాహిత గాయని గీతామాధురి బుగ్గపై ముద్దు పెట్టేశాడు సామ్రాట్. ఇదేనా అసలు వినోదం? ఇదేనా గొప్ప టాస్క్? ఎవరినుద్ధరించే టాస్క్ లు ఇవి? మనిషి బలహీనతల్ని సొమ్ము చేసుకునే టాస్కు కావా ఇవి?

మానవ సంబంధాలకు, మానవత్వానికి, మంచితనానికి ఏమైనా చోటుందా? అంతా తప్పుడు నివేదికలే.. మసాలా ఎక్కువ అవుతుందన్న పేరుతో ఆడవాళ్లను మరీ ముఖ్యంగా తేజస్విని -సామ్రాట్, దీప్తి సునయన-తనీష్ ల వ్యవహారం ఎబ్బెట్టుగా అనిపించింది. ఆఖరికి తనీష్‌కు వాళ్లమ్మ ఫోన్ చేసి చెప్పింది కూడా అదే.. పెన్ను,పేపరు, వాచ్, మొబైల్ లేకుండానే కాదు.. తిండి,సమయానికి నిద్రలేకుండా చేసి నిర్వాహకులు ఆడించేందేంటి ? ఎంతటి అసంమజంసంగాఉంది ఈ గేమ్ ? బయట ప్రపంచంలోనూ వత్తిడే.. అక్కడే అంతకంటే దారుణమైన ఒత్తిడి.. కేవలం కాసులు, పేరు కోసం తీవ్రమైన క్షోభ అనుభవించడం... బయట సమాజాంలో ఉన్నట్లే అందులో కూడా వేటగాళ్లు వేధిస్తూనే ఉండటం.. ఏది ఏమైనా ప్రోగ్రాం నిర్వాహకులు ఖచ్చితంగా సమాజంపై బాధ్యతతో నడుచుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే క్రిమిన్ సీరియల్స్‌తో మహిళలు నేరస్తులుగా మారుతున్నారు. ఇప్పుడు పిచ్చికార్యక్రమాలు పెట్టి అందులో పాల్గొన్న భార్యభర్తలకు మధ్య గొడవలు పెట్టడం సమంజసం కాదు..ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న బాబు గోగినేని కూడా చివరికి వచ్చేసరికి కౌశిల్‌పై వ్యక్తిగత విమర్శలు చేసి, స్థాయి తగ్గించుకున్నారు. ఏది ఏమైనా గేమ్ పేరుతో ఒకరి గొయ్యిని మరొకరు ఎలా తవ్వుతారో చూపించే గేమ్‌లను పెట్టవద్దని బిగ్‌బాస్‌ను ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

# 'నోటా' ప్రస్తావనే లేదు







నేటి రాజకీయ పరిస్థితులను విమర్శించి నోటా గురించి తెలియజేయాలని ఈ సినీ నిర్మాతలు భావించి ఉండవచ్చు. కానీ నోటా గురించి ప్రజలకు సందేశాత్మకంగా వివరించలేకపోయింది. నోటా అంటే (నన్ ఆఫ్ ది ఎబవ్). ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులు నచ్చకపోతే తిరస్కరణ ఓటు వేసే అధికారాన్ని కల్పిస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఓటర్లకు అవకాశం కల్పించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో అభ్యర్థుల గుర్తుతోపాటు నోటా ను ఏర్పాటు చేశారు. ఎవరికైనా ఓటు వేయాలంటే సదరు అభ్యర్థికో, పార్టీకో ఓ గుర్తు వుంటుంది. ఆ గుర్తుకు ఓటర్లు ఓటు వేస్తూ ఉంటారు. అయితే, పోటీలో వున్న వాళ్ళెవరికీ నేను ఓటు వేయడం లేదు అనే ఆప్షన్‌ను ఈవీఎంలలో పొందుపరిచారు. ఆ బటన్ నొక్కితే సదరు ఓటరు ఓటు ఎవరికీ పడదు. కానీ ఓటు హక్కును వినియో గించుకున్నట్టే. ఈ అవకాశాన్ని కల్పిస్తూ సుప్రీంకోర్టు 2013 సెప్టెంబర్ 27న రూలింగ్ ఇచ్చింది. ఓటర్లకు ఇష్టం ఉన్నా లేకున్నా ఎవరికో ఒకరికి ఓటువేయాలనే ఉద్దేశంతో ఓటు వేస్తున్నారు. అయితే ప్రస్తుతం నిలబడిన అభ్యర్థులు ఎవరూ తమకు నచ్చకపోతే నోటా ద్వారా తమ తీర్పును వెల్లడించే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఏదైన నియోజకవర్గంలో నిలబడిన అభ్యర్థులకు పడిన ఓట్లకన్నా నోటాకు ఎక్కువ మద్దతు పలికితే ఆ నియోజకవర్గం నుంచి తిరిగి ఎన్నికల ప్రక్రియ, ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వవలసి ఉంటుంది. అయితే నోటా అనేది ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై ఉన్నదనే విషయం కనీసం ఓటరుకు తెలియదు. ఓటరు పోలింగ్ బూత్‌లోకి వెళ్లగానే ఈవీఎంలపై వివిధ పార్టీలకు చెందిన గుర్తులే కనిపిస్తాయని ఓటర్లు వ్యక్తం చేస్తున్నారు.

అక్షరాస్యులకు ఎలాంటి సమస్య లేకపోయినా, నిరక్షరాస్యులకు ఇది ఇబ్బంది కరమని, నోటా ఉందనే విషయం తెలిసే విధంగా ఈ సినిమా తెలియజేస్తుందని ప్రజలు భావించారు. కానీ డైరెక్టర్ ఈ విషయంలో సఫలం కాలేకపోయారు.

ఫస్టాఫ్ అనాలిసిస్ జల్సాగా తిరిగే వరుణ్‌ను సీఎం చేయడంతో దర్శకుడు నేరుగా కథలోకి తీసుకెళ్లడం జరుగుతుంది. విజయ్ దేవరకొండ నటన తొలి భాగానికి స్పెషల్ ఎట్రాక్షన్. ఫస్టాఫ్‌లో బస్సు తగలబెట్టే సీన్ ప్రేక్షకుడికి ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతుంది. కుళ్లుపట్టిన రాజకీయాలపై వరుణ్ పాత్ర ప్రవర్తించే తీరు ఆకట్టుకొనేలా ఉంటుంది. దాంతో ఫస్టాఫ్‌పై ప్రేక్షకుడికి సానుకూలత ఏర్పడుంది. తెలుగు నేటివిటి లేకపోవడం ఈ సినిమాకు లోపం కూడా. ఆనంద్ శంకర్ టేకింగ్, స్క్రీన్ ప్లే నాసిర కంగా ఉంది. డైలాగులు, పాత్రలకు ఎంపిక చేసిన నటులు తెలుగు ప్రేక్షకులకు కనెక్ట్ కాని విధంగా ఉంటుంది. అర్జున్‌రెడ్డి, గీతా గోవిందం చిత్రాల తర్వాత ప్రేక్షకుల్లో పెరిగిన అంచనాలను విజయ్ దేవరకొండ అధిగమించడం కష్టమే అని చెప్పవచ్చు. కథ, కథనాల పరంగా ఎన్నో లోపాలు ఉన్న ఈ చిత్రం సక్సెస్ సాధిస్తే అది కేవలం విజయ్ దేవరకొండ, నోటా అనే టైటిల్‌కు ఈ క్రెడిట్ దక్కుతుంది.

\- బోస్

# తెలంగాణలో డిసెంబర్ 7న పోలింగ్!



**న్యూఢిల్లీ :** తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్‌పై సస్పెన్స్‌కు కేంద్ర ఎన్నికల సంఘం తెరదించింది. రాజస్థాన్‌తోపాటు తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. తెలంగాణలో డిసెంబర్ ఏడో తేదీన పోలింగ్ జరగనుంది. ఈ మేరకు తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ ఖరారుపై కేంద్ర ఎన్నికల సంఘం శనివారం క్లారిటీ ఇచ్చింది. తెలంగాణలో ఓటర్ల జాబితాను ప్రకటించడానికి ఇంకా సమయం ఉందని, ఈ నెల 8న ఓటర్ల తుది

## 11న ఫలితాలు

జాబితాను ప్రకటించాలని భావించినప్పటికీ.. ఇంకా ఎక్కువ సమయం పట్టే అవకాశముందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ఓపీ రావత్ స్పష్టం చేశారు. అయితే, రాజస్థాన్‌తోపాటే అనూహ్యంగా ఆయన తెలంగాణ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించారు.

**ఓ కేసులో పెండింగ్‌లో ఉంది..**

తెలంగాణలో ఎన్నికల జాబితాకు సంబంధించి ఓ కేసు పెండింగ్‌లో ఉందని ఆయన తెలిపారు. అసెంబ్లీ రద్దైన ఆరు నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుందని, ఓటర్ల తుది జాబితాను ఖరారు కాగానే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిస్తామని రావత్ వెల్లడించారు. ఈ నెల 12వ తేదీలోగా ఓటర్ల తుది జాబితాను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు కొంత సమయం పట్టవచ్చునని ఆయన చెప్పారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 7680994755, Email : rajadhanivartalu1@gmail.com